**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.20.08-2018.**

**ఆటోను అజాగ్రత్తగా నడిపి బైకును ఢీకొట్టిన కేసులో ఆటో డ్రైవర్‌కు జరిమాన**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.242/2017 సెక్షన్ 337 ఐ.పి.సి** కేసులో నిందితుడు అయిన విజయవాడ, అంబాపురానికి చెందిన నరసింగ్ శ్రీను(28)కు ది.20.08.2018న 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పున్నందున నిందితునికి రూ.900/- జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, వై.ఎస్.ఆర్.కాలనీ, జక్కంపూడికి చెందిన మాదాల మధుబాబు(19) అను అతను ది.04.06.2017వ తేది ఉదయం 7.30 గంటలకు తనకు ఉన్నటువంటి ఎపి16డియమ్6098 నెంబరు గల బైకుపై తన స్నేహితుడు అయిన షేక్ మస్తాన్(22)తో కలసి పైపుల రోడ్డు నుండి వై.ఎస్.ఆర్. కాలనీ వెళ్ళుతుండగా వై.ఎస్.ఆర్ కాలనీ దగ్గరకు వచ్చు సరికి పై నిందితుడు ఎపి16టిడి6408 నెంబరు గల ఆటోను అతి వేగంగా అజాగ్రత్తగా నడిపి బైకును ఢీకొట్టగా బైకుపై వెళ్ళుతున్న ఇద్దరు క్రింద పడిపోగా ఇద్దరికీ రక్తపుగాయాలు అవ్వడం జరిగింది. ఈ క్రమంలో మాదాల మధుబాబు(19) ఇచ్చిన ఫిర్యదు మేరకు టూటౌన్ పోలీస్‌స్టేషన్ హెచ్.సి శ్రీ బి.ప్రసాద్ గారు కేసు నమోదు చేయగా ఎస్.ఐ శ్రీ సుబ్బారువు గారు దార్యప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, అంబాపురానికి చెందిన నరసింగ్ శ్రీను(28)పై కేసు నిరూపించ బడటంతో, 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జయరాజు గారు, ఈ రోజు అనగా ది.20.08.2018న నిందితునకు రూ.900/- జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---